Regd No. M. 3813

To Let

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౫ ● హైదరాబాదు దక్కన్ [illegible] ● స్వభాను మార్గశిర శు. [illegible] సోమవారము ● సంచిక [illegible]

బర్లిన్ విధ్వంసము అగుచున్నది

[illegible]

మూగివాని శృంగార చేష్ట

[illegible]

ఖాదీ ప్రచారక సంఘము

[illegible]

రామకృష్ణ ధూత్

[illegible]

ఆర్. యం. శ్రీనివాసరావు

రెడ్డిహాస్టల్ రజతోత్సవము

శ్రీ మహారాణిగారి భూరిదానము

[illegible]

మక్కజొన్నల హుకుం

[illegible]

కాచిగూడెం ఆర్యసమాజం

[illegible]

బొజ్జం ఆదివిరావు, మంత్రి.

చెవులుపల్లి యుద్ధ్వంచుట

[illegible]

కోడాయి ఖాళీ

[illegible]

ఆదర్శ వివాహ విశేషములు

[illegible]

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర మార్గశిర శు॥ ౩ సోమవారము

లెబనాన్ తమాషా

లెబనాన్ మండలము గత యుద్ధములో ఫ్రెంచివారి భాగానికి వాటాబందీలో వచ్చి పడెను. ఏషియామైనరులో అట్టి దేశాలను ఇంగ్లీషువారు ఫ్రెంచివారు తొలుభాగాలుగా పంచుకొనిరి. అట్టి దేశాలు తమకు మాండేటు దేశాలుగా నున్నవని ప్రపంచానికి చాటిరి. అనగా అవి ఒక విధముగు మైనర్లు. వాటి మైనారిటీ తీరి అయ్యే. మేము పెద్దవారమై నామ్ము, బుద్ధివచ్చినది, శక్తివచ్చినది. మా యిల్లు మేము సరిపెట్టుకొంటాము తామిన్నాళ్లు మాకు గార్డియనులుగా ఉండినందులకు చాలాచాలా కృతజ్ఞతలు. ఇప్పుడు తాము తొందరగా తమ దేశానికి దయచేయవచ్చును మహాప్రభో! అని అవి అన్ననాడు వాటికి స్వరాజ్యమిచ్చి వెళ్ళిపోతాము అన్నమాట. ౨౨ ఏండ్లు నిండినా ఇంకా వాటికి స్వశక్తి రాలేదేమో! ఇంతలో యీ యుద్ధం వచ్చెను. ఫ్రాన్సు అయితే సిరియాను లెబనానును తన వశములో పెట్టుకొని తన సామ్రాజ్యాన్ని వృద్ధి చేసుకొనెనో అట్టి ఫ్రాన్సు దేశమే స్వయముగా జర్మనువారికి దాసిన అయ్యెను. తన స్వాతంత్ర్యమే నిలుపుకొన లేకపోయెను. ఇతరుల స్వాతంత్ర్యమున కేమి బాధ్యత వహించుతుంది.

ఇంతలో ఇంగ్లీషు అమెరికా వారు సిరియాను యుద్ధావసరాలకై ఆక్రమించుకొనవలసి వచ్చెను. అచ్చటి జనుల సానుభూతి కావలసివచ్చెను. లెబనానుకు స్వాతంత్ర్యమిచ్చినాము పో అని ఉదారముగా ఫర్మాను ఇచ్చిరి. ఇది యిట్లుండగా ఫ్రెంచి స్వాతంత్ర్య స్థాపనకై యొక అతిరథుడు డీగాల్ అను వతడు ముందుకు నెట్టుకొనివచ్చెను. మిత్రమండలివారు అతన్ని బాగా ప్రఖ్యాతుని చేసిరి. అతన్ని ముందుపెట్టుకొని ఒకవిధముగా ఫ్రెంచి రథాన్ని సాగించినారు. కాలముమారినది. జర్మనీ వాని నక్షత్రాలు వక్రించినవి. వాడు అన్నిరంగాలలో, వెనుకపట్టుపట్టినాడు. డీగాలు ఫ్రెంచిసామ్రాజ్య పునఃప్రతిష్ఠాపనాచార్య బిరుదము దొరకునట్టి పగటి కలలు కాంచుటకు మొదలుపెట్టినాడు. అతనికి లెబనానుపై దృష్టిపారినది. అరే అది మాగులాం దేశం. మా సొంత ఆస్తి. అని తటాలున గుర్తించినాడు. మంత్రులను జెయిలులో వేసినాడు. తనకు నచ్చినవాన్ని 'జోహుకుం సర్కార్' అని విధేయతతో వర్తించు వాన్ని మంత్రిగా చేసినాడు.

అంతటితో ప్రపంచంతల్లక్రిందులైనట్లయినది. ఇంగ్లీషువారున్నూ అమెరికావారున్నూ చాలా కోపపడినారు. మా వాగ్దానమునకు భంగము రాకూడదు. మేము స్వాతంత్ర్యము ప్రసాదించినాము. దానికి తిరుగుడు ఉండగలదా అని గర్జించినారు. లెబనానులో జనులు అల్లరిచేసినారు. కొత్తమంత్రి యింటిపై బాంబులు వేసినారు. పోలీసువారు కూడా అల్లరివారిలో చేరిపోయినారు. ఇంగ్లీషు పత్రికలు ధర్మాసనములో కూర్చుని ధర్మశాస్త్రాలు చెరిగిపోసినవి. డీగాల్ మహాశయుడు లిట్లన్నారు. ఇది మాయింటి ముచ్చట, మేము దాన్ని ఎట్లుకోరితే అట్లు పరిష్కరించుకొంటాము. ఇతరులెందుకు జోక్యం పుచ్చుకొంటారు. ఈవిధమైన తర్కాన్ని అమెరికావారు ఇంగ్లీషువారొప్పుకోలేదు. తుదకు ఒత్తిడికి నిలువజాలక లెబనాన్ పాతమంత్రులను వదలివేసినారు. కొత్తమంత్రి పలాయనం చిత్తగించినాడు. మళ్లీ పాతమంత్రుల ప్రభుత్వం నాగుదున్నది. రెండు వారాలలో ఇంత కథ జరిగింది.

ఇట్టిసమస్యయే హిందూస్థాని సమస్య. ఇంగ్లీషువారు హిందూస్థానానికి స్వాతంత్ర్యం ప్రసాదించినారు. కాని అది యుద్ధానంతరం! ఇంతలోపుగా మరికొన్ని విశేషాలు సంభవించినవి. అట్లాంటిక్ ఫర్మాను ఇండియాకు వర్తించదని చర్చిల్ మహాప్రధానిగారు స్పష్టముగా సెలవిచ్చినారు. ఇండియా సమస్య మా ప్రత్యేక సమస్య అమెరికా చీనా రష్యావారు దఖలియ్యగూడదన్నారు. మొన్ననే ఒక అమెరికా పెద్దమనిషి బెంగాలులోని జనుల కుక్కచావులను చూచి అయ్యో ఈమంది ఎంత సులభముగా రాలిపోతున్నారు పాపం! అయినా ఇది ఇంగ్లీషు ప్రభుత్వ ప్రత్యేక సమస్య. మాకెందుకీ గొడవ అని నోరుమూసికొని తన కాట పట్టుకొనిపోయినాడు. రష్యాతో ఇంగ్లాండు ఒడంబడిక చేసుకొన్నది. అందొకవర్తు రష్యా ఇంగ్లీషు సామ్రాజ్యములోని అంతరంగిక విషయాలలో ముందెన్నటికిన్ని జోక్యం పుచ్చుకొగూడదనియున్నది. రష్యా కామరెడ్లు దాని కొప్పుకొన్నారు. ఒకదిక్కు జర్మనులు ఆఫ్రికా రంగమునుండి వెనుకకు చూడకుండా పారిపోతూవచ్చినారు. ఇంకొక దిక్కు చర్చిల్ మహాప్రధాన శేఖరుడు ఇట్లు పార్లమెంటు గద్దెపైనుండి గర్జించినాడు. "నేను బ్రిటిషు సామ్రాజ్యాన్ని దివాలా తీయించుటకై మహామంత్రిని అయినానని అనుకొన్నారా?" హిందూస్థాన మందలి వాతావరణ మిట్లున్నది. లెబనాన్ వాతావరణ మట్లున్నది. అదొక తమాషా! ఇదొక తమాషా!

చీనావారి కరుణ

బెంగాలు చావులనుచూచి చీనావారికి అమెరికావారివలె కరుణకలిగినది. చీనా ఇండియా సంఘమువారు చంకింగు ముఖ్యపట్టణములో ఇటీవల సమావేశమైరి. చాంకేషేకు సతీమణిగారు అధ్యక్షులైరి. ఇచటలో ... సమకూర్చి బెంగాలు సహాయార్థ మంపుటకు నిశ్చయించిరి, తరువాత ... రూపాయీలను కలకత్తాకు సంపుటకు ఏర్పాటు కోరినారు.

వజ్రాల గతి

కన్నయ్యాలాల్ కాళిదాస్ మోతాడే వర్తకుడు బొంబాయిలో వీధిలో పోతూ ఒక సాముద్రికుని చూచి చేయిచూపి నా భవిష్యత్తు చెప్పవయ్యా అని కోరినాడు, సాముద్రికుడు ఏమేమో వాగినాడు. తనఫీజు పుచ్చుకొన్నాడు. సాహుకారి లేచినాడు. కాని జోబుకత్తిరింపు అయింది ౨౫౦౦ రూ॥ విలువ కల వజ్రాలపెట్టె మాయమైంది. సాముద్రికం చెప్పేవాడు అన్ని చెప్పినాడు. వజ్రాల మాయ మవుతాయని చెప్పక పోయినాడు. తుదకు పోలీసు వారికి తెలియపరచినాడు, జోబునొంగయైన పిల్లవాడు వజ్రాలవిలువ తెలియక బీడీలకు కావలెనని నమ్ముఅనాలు తీసుకొని ఈసాబేమహమ్మదలీ అనే వానికమ్మినాడు. పిల్లవాన్ని పట్టుకొన్నారు, తరువాత దొంగసొమ్మును బీడీలకు కొన్న మహమ్మదలీసాబునుగూడా పట్టుకొన్నారు. ఇకముందు వారివిచారణ జరుగును.

చీనా ఇంజనీయర్లు

చీనా ఇంజనీయర్లసభ ఇటీవల జరిగెను; దానికి చాంకేషేకుగారు సందేశమంపుచూ ఈ యుద్ధమందు జయమునకు కావాసిన నిర్మాణాలన్నిటిని చేయుటకు సాయపడుదురని కోరెను.

మారకపు చిల్లర అవస్థ

కొంతకాలము నుండి సికింద్రాబాదులో రూపాయిలకు చిల్లరదొరకక యుండుచున్నది. అందుచే జనసామాన్యము చాలయిబ్బంది పడుచున్నారు. కార్ఖానాలయందులో పనిచేసెడు జనసామాన్యమునకు జీతమునిచ్చునప్పుడు చిల్లర కేవలకష్టముగా నున్నది ప్రభుత్వముల ... చాలా కష్టమగుచున్నది, వ్యాపారస్థులకు, కూలీలకు జీతము లిచ్చుటయేగాక, కూలీలకిచ్చు జీతమునకై చిల్లర కొఱకు పెద్ద మజూరీ యివ్వవలసి వచ్చుచున్నది. ఇదికాలలో రెండురూపాయలనోట్లకు ఇబ్బంది పడుచుండగా శ్రీ సర్కారువారు రూపాయినోట్లు చలామణికిందియిచ్చి నిర్మూలము గావించిరి. కాని చిల్లర ఇబ్బంది యింత వరకునునివర్తించుటకై ఏమీ ప్రయత్నము సర్కారువారు తీసికొనినటుల కన్పించదు. అప్పుడప్పుడు అత్యంతముగ చిల్లర ప్రోగుచేసి... ప్రాసికూష్యనులు జరుపబడుటు పత్రికల ద్వారా తెలియుచున్నది. ఇంతవరాక్రమున చిల్లర అవస్థ తీరజాలదు, బ్యాంకులును, చిల్లరయిచ్చు వ్యాపారస్థులును "మింటు" అధికారులు చిల్లరనిచ్చుట లేదు గనుక జనసామాన్యమునకు తాము చిల్లరను మామూలిపద్ధతులపై యివ్వజాలకున్నామని చెప్పుచున్నారు. శ్రీ సర్కారువారు యీ యిబ్బందులగమనించి తగుసహాయమును చేసి, చిల్లరనుచాలామణి చేయించగలరనుకు యిందుమూలముగ ప్రార్థింపబడుచున్నారు.

యస్. శ్యామారావు.

హైదరాబాదులో రేషన్

హైదరాబాదురాజ్య ప్రధానామాత్యులిట్లు శాసించుచున్నారు, ఇకతో రేషను నిర్ణయించబడెను. ప్రతిమనిషి ... ఇవ్వబడును. పరిశ్రమలవారు, సంస్థలు, మిల్లులు అన్ని తమకు రేషను పదార్థాలు కావాలనంటే నిర్ణయము కానున్న తేదీలోపల తమవద్దనుండువాని సత్యమైన లెక్కలు తెలుపవలసియుండును.

అమెరికావారి కరుణ

బెంగాలులో అనేకులు ఆకలితో మలమలమాడి చస్తుంటే అమెరికా సంయుక్త రాష్ట్రములోని విజ్ఞానవంతులకు కొంతరికి కరుణకలిగింది. వారొక సంఘముగా ఏర్పడి చందాలు, ద్రవ్యము, ధాన్యము బెంగాలుకు వెంటవెంట పంపుటకు నిర్ణయించుకొన్నారు. ఆసంఘములో అమెరికా కాంగ్రెసుసభ్యుడైన ల్యూస్ అనువారు సుప్రసిద్ధ రచయితఅయిన పేరల్ బక్ కన్యయును చేరియున్నారు.

హిందూ శాస్త్రజ్ఞుల విజ్ఞాన సృష్టి

అమెరికాదేశములో అనేక హిందూ సైన్సు వేత్తలు కొత్తకొత్త పరికరాలను కనిపెట్టుచున్నారనియు ఈయుద్ధకాలములో అవి చాలాసహాయపడుచున్నవనియు అమెరికావారు మెచ్చుకొనుచున్నారు, సాధారణముగా తెల్లవారు రంగు జాతులలోని గొప్పను మెచ్చుకొనరు. అమెరికా వారు మెచ్చుకొన్నారంటే మనవారు గొప్పవారనే అర్థము, ఆక్రమించువారిని గురించి వారిట్లు తెలుపుచున్నారు.

విమానాలనుండి క్రమపద్ధతిగా క్రిందికిపోర విసిరినప్పుడు క్రమములు అనేకపాత్రలు పగిలి విచ్చుకొనిపోవుట లేదు, సర్ శాంతిస్వరూప గారు ఒక అగ్గిపెట్టెవంటి వస్తువును కనిపెట్టినారు. అదిగంటలకొలది కాలును. విమానాయుధమును అరికట్టు వస్త్రాలను కనిపెట్టినారు. ఉన్నవరేనూలు బట్ట వెచ్చగానుండు వస్తువును కనిపెట్టినారు.

డాక్టర్ ఆలంతిసింగుగారు శత్రువుల పైవిసరు అగ్నియాస్త్రములను కనిపెట్టినారు. అట్టివాటిని అమెరికావారు జపానుపై ప్రయోగించినారు; కట్జూగారు కొన్ని కొత్తరంగులను చేసేవి కనిపెట్టినారు. డాక్టరు జగన్నాథశర్మగారు కలంగడిపడ్డను వెంబడి ... చెడకుండా ఉంచుటకై ఒక పద్ధతిని కనిపెట్టినారు, ఇంకను నారింజపండ్లు మున్నగువాటిని చెడకుండా ఉంచువిషయమై కనిపెట్టినారు. సర్ ఉపేంద్రబ్రహ్మచారిగారు బర్మాలోని కాలాఅజార్ అను జ్వరమును బాగుచేయుటకు మందును కనిపెట్టినారు. ఇంకను కొత్తకొత్త విషయాలను కనిపెట్టుటలో ప్రవీణులైనవారు అమెరికాలో ఉన్నారు, వారిలో పేర్కొనదగినవారు డాక్టరు కోకటూరుగారు, డా॥ సత్యశ్యామలాగారు డా॥ శరత్కుమారరాయిగారు, డా॥ ఎల్లాప్రగడ సుబ్బారావుగారు, ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం చంద్రశేఖరుగారు మున్నగువారు.

విందుకుపోతే

౨౦౦౦ రూ. జుర్మానా

బొంబాయిలో మహమ్మదు సర్వరు అనే వాడున్నూ వానిభార్యయున్నూ ద్రవ్యంసంపాదించే ఒక కుంభకోణం ఆలోచించుకొన్నారు. బొంబాయి మునిసిపాలిటీసభ్యుడైన ఖాన్ బహాదూర్ మహమ్మదలీ అల్లాబక్ష అనే పెద్దమనిషితో స్నేహముచేసుకొని ఒకనాడు మిత్రమా! మీరుయిూ సేవకునియింటికి విందుకు తప్పకుండా దయచేయవలెను మా. అని ప్రార్థించి ఒప్పించి ఆదివార ఘటికాదుల నిర్ణయం చేసిపోయినారు, ఖాన్ బహద్దరుగారు పకాలమునకు విందుకుసిద్ధమై మిత్రునియిల్లు చేరినారు, మిత్రుడు వెళుండెనుకాని వాని సుందరాంగి వయ్యారముగా ఎదురేగి దయచేయుండి, మావారు పనిమీద వెళ్లినారు, ఇప్పుడేవస్తారు, ఇటు ఇటుఅని ఒకగదిలోనికి తీసుకొనిపోయి చేయి చూపి కుర్చీపెట్టి కళలాది ముచ్చట్లు ప్రారంభించినది. ఇంతలో మిత్రుడు బయటినుండి చిలుకు పెట్టి ఒకరిద్దరిని సాక్ష్యముపెట్టి లోపలికివచ్చి నా పెండ్లాన్ని పట్టుకొన్నావా అని చిందులుత్రొక్కి నష్టపరిహారముగా అప్పుడప్పుడే ఖాన్ బహద్దరుగారి జేబులోనున్న ౨౦౦ రూపాయిలనట్టు మరలి తీసుకొని ౨౦౦౦ రూ॥లకు చెక్కు వెంటనే వ్రాయించుకొని ఇక వెళ్లుమని సెలవిచ్చిరి. ఖాన్ బహద్దరుగారు ఇంటికివెళ్లి వకీలుతో ఆలోచించి వారిపై వ్యాజ్యము తెచ్చినారు, కేసు విచారణలోనున్నది.

జైప్రకాశకు కొత్త శిక్ష

జైప్రకాశ్ నారాయణగారిని ఇదివరలో ఇండియా రక్షణ శాసనప్రకారం బంధించియుండిరి, మధ్యన జైలునుండి తప్పించుకొని పారిపోయెను. ౫౦౦౦ రూ॥ బహుమానం పట్టియిచ్చినవారికి ఇత్తుమని బ్రిటిషుప్రభుత్వము ప్రకటించెను. తుదకు ఏడాది తర్వాత పట్టుబడెను. పట్టుబడినతర్వాత ఘోర కష్టాలు జెయిలులో పెట్టిరని వదంతులు బయలు దేరసాగెను, కోర్టులో హాజరుపరిచి కష్టాలుండినదిలేనిది తెలుసుకొవలెనని కొందరు లాహోరు హైకోర్టులో అర్జీపెట్టిరి. అవిచారణ ... జరుగవలసియుండెను, ఇంతలో ప్రభుత్వము వారు ౧౮౧౮ సంవత్సరపు క్రీ.శ. ... ఒక శాసనం మూడవ బెంగాలు రెగులేషను అను కేసు కలదాని ప్రకారం నిర్బంధించివేసినాము పో, అని జైప్రకాశ్ వకీలుగారికి తెలిపినారు.

బర్హంపూరుజెయిలులో శ్రీ సత్యనారాయణ అను కాంగ్రెసువాది నిర్బంధింపబడియుండెను. అతడు జెయిలులోనే మరణించెను.

రాజకీయం కూడదు!

కొన్ని దేశసంస్థానాలలో శాసించినట్టుగా బ్రిటిషిండియాలోకూడా రాజకీయసభలకు సెలవిచ్చుటలేదు. గతవారము బొంబాయిలో కళలను గూర్చి శ్రీ.యం.మున్షీగారుప్రసంగించనుండిరి. సభకు పోలీసువారు సెలవిచ్చుచు ఒక షరతు విధించిరి. సభలో రాజకీయమేమిన్ని మాట్లాడరాదు అని ఆజ్ఞ. మున్షీగారుసభకు వెళ్ళినారు. తీరా ప్రసంగించేకాలములో పోలీసువారి హెచ్చరించినారు. ఇది కేవలంసారస్వతసభ దీనిలో అధికప్రసంగము ఏమిటి, అవమానకరం నేనుమాట్లాడనే మాట్లాడను అని మున్షీగారు మాటివిరించుకొని చక్కగా వెళ్ళిపోయినారు, సభ సమాప్తి అయింది.

బట్టలజప్తీ కాగలదు

బ్రిటిషిండియాలో ప్రభుత్వమువారు బట్టలమ్మేవారికందరికిన్ని యిట్లు తెలిపినారు. డిసెంబరు ౩౧ తేదీలోపల సర్కారీముద్రలేని బట్టలనన్నిటిని అమ్ముకొనవలసినది. అట్లు అమ్ముకొనక మిగిలిపోయిన బట్టలనన్నింటిని సర్కారువారు ౧౯౪౪ జనవరి తరువాత జప్తీచేసుకొనగలరు. ఇక ముందు ఒక దినంకూడా ఎక్కువగా గడువియ్యమని స్పష్టము చేసినారు.

* *

ఇంతవరకు యూ.కే.సి.సి. అనే ఉంగ్లీషుకంపెనీ ద్వారా హిందూస్థానములో ఎన్నిజరోట్ల విలువగల వస్తువులు ఖరీదుచేసి రష్యాకు పంపించినారు.

ప్రకృతి వైద్యము

మాచర్ల, శేషప్పలాడాల్లో గుంటూరుజిల్లాలోని శ్రీ యోగాశ్రమమువారు పై గురు పుటలు గ్రంథాన్ని పంపినారు, ప్రకృతివైద్యమునవద్దకు తెలిపినారు, మృత్తికా, జలసూర్యకిరణమర్దన యోగాసనాదిచికిత్సలు తమ ఆశ్రమములో చేసికొనుటకు రోగులనన్నిటిని బాగు చేయుదురని తెలిపినారు.

స్వతశ్శక్తికర తైలమును మర్దించుటచే

నూతనజీవితము

నూతనశక్తి

హేచ్. రిజువినో

ఉపయోగించండి, ఆంధ్రమహర్షులచే ప్రసాదింపబడిన తైలసాధనబలవర్ధకౌషధము, ఇదిప్రకృతి సిద్ధమైన నూతనశక్తిని దీర్ఘాయువును ప్రసాదించును అన్నివిధముల ఆరోగ్యమును, బలహీనతను, బాధలు, మేహవాతనొప్పులు, కీళ్లవాతములు, నరముల వ్యాధులు, దగ్గులు మొదలగు సర్వరోగములను నివారించును. నిరాశనంది మృత్యువుముఖమున నున్న రోగులు కూడ ఆశ్చర్యకరముగా స్వస్థతనందిరి.

కావలసినవారు దొరకును,

సయ్యద్ అబ్దుల్ రజాక్ అండుకో,

హైదరాబాదు వారివద్దనుదొరకును.

కొత్తఫిలిముల రకార్డులు

వచ్చియున్నవి. తొందరగా కొనండి

నర్సు... హాస్పతాల్ ...నౌకరీ

పనఘట్... పగ్లీ ... బన్సరీ

నరస్... రానీ...బహదుర్ మా

సవేరా మరియు నగద్ నరాయణ్

చాలా కొత్తములో

తెప్పించినాము.

బి. జి. చిమల్గి

చౌరాహా కింగ్ కోటీ, ఆబిడురోడ్డు

శాఖ — గావి గూడా.

ARP

విజ్ఞప్తి

ప్రస్తుతము ఎ. ఆర్. పి. వారి రక్తనిధి స్థాపింపబడి దానములను స్వీకరించుటకు సిద్ధముగాయున్నది. ఆరోగ్యవంతులగువారు తమ రక్తమును ఒకపర్యాయము కంటె అధికముగాగూడ అప్పుడప్పుడు తమకేమియు చెడుపులేకుండా దానము చేయవచ్చును. దానముచేయువారికేమియు హానిలేదుగాని, బాధపడుచున్నవారు గాయపడినవారు, యితరఔషధములన్నియు నిరుపయోగమైనప్పుడు, స్వస్థతనొందుట కుపయోగించును. ఇంతకంటె ఉత్కృష్టమైన దానమున్నదా!

అభినవ పద్ధతులవల్ల, రక్తమును పరీక్షించి, రెండు సంవత్సరములవరకు చెడిపోకుండా అనేకస్వరూపములలోయుంచి అత్యవసరసమయములలో ప్రాణరక్షణార్థము ఉపయోగించు ఏర్పాట్లు చేయబడినవి.

ఆరోగ్యవంతులగు స్త్రీ పురుషులు యావన్మంది తమ రక్తదానము చేయుటచే గొప్ప మానవసేవ చేసినవారగుదురు. అట్టివారి రక్తము అతి జాగ్రత్తగా యుంచి అత్యవసరములలోనే ఉపయోగింపబడునని ధృవపరచుచున్నాము.

లె. కల్నల్. వార్ఖె — హామీదుద్దీన్ అహమద్

యమ్.యస్.యస్. డైరక్టర్, మెడికల్ అండ్ పబ్లిక హెల్తుడిపార్టుమెంటు. — హెచ్.సి.యస్. కంట్రోలర్ ఎ.ఆర్.పి. మరియు ఆహారరక్షణంగు

సూచన:—ఎ.ఆర్.పి.హాస్పిటల్ ;యాకత్పురా రాయందు రక్తదానముకొరకు తగుఏర్పాట్లు చేయబడినవి

బలహీనమైన బిడ్డలకు

డాంగ్రే

బాలామృతము

పుష్టియున్నూ, బలమున్నూ,

ఆరోగ్యము నిచ్చును

ఇఫా టో త్రో

రాబోవునంతతిని నంతోషకరమైనదిగను

ఆరోగ్యకరమైనదిగను తయారుచేయుడు

శిశువులయొక్క మృదువైన జీర్ణకోశములను దృఢపరచును. మరియు వారిని అన్నివిధములైన శిశురోగములనుండి కాపాడును పండ్లు వచ్చునపుడు కలుగు జబ్బులకు చాలా ప్రయోజనకరమైనదని నిరూపించబడినది.

అన్ని చోట్లను దొరకును

తయారు చేయువారు:—

హైదరాబాదు కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్

Khan andsons) హైదరాబాదు-దక్కన్

దగ్గును పూర్తిగా నయముచేసి కొనుటకు

జాండువారి

కాంఫో-కోడి-వాసక

1. ఆహారమును బాగుగా జీర్ణము చేయును.
2. అత్యంతమైన, మరియు దీర్ఘకాలమునుండి ఉన్న దగ్గును పూర్తిగా నయముచేయును.
3. మరియు ఇతర ఊపిరితిత్తుల జబ్బులను ఆరోగ్యముగా చేయును.

జాండుఫార్మావర్క్సు,లిమిటెడ్ బొంబాయి.

నైజాంరాష్ట్రపు ఏజంట్లు

డి. జె. పారిఖ్ అండుకో, సికింద్రాబాదు

పేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదవైద్య ... సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో ... తెలుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగణములు ... రు. 5-0-0 ... సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి

ఇంద్రజాల మహేంద్రజాలము ఈగ్రంథంలో యోగదృష్టి, మంత్రశాస్త్రము భూతవైద్యము, యంత్రములు, గారడి, హస్తలాఘవం, ... తమాషా, ... మాయంచేయుట, మామిడిచెట్టు పుట్టించుట, జీవసమాధి, శరీరంలేని తలమాట్లాడుట, గాలిలో మనుష్యునినిల్పుట, మొదలగు వినోదవిద్యలున్నవి ... Fortune Fruit Special Talisman Rs.10

చమత్కార గణితం [అపూర్వము] ఇందులో విచిత్ర వినోద మనోరంజకములు, ... యుక్తి లెక్కలు, తమాషా లెక్కలు గలవు. దీనిని చదివిన తెలివికలుగును. వెల రు. 1 ... పంపుము ... మమ్ము మంచిమ పంపండి. పోస్టుఖర్చులు ... పి. ఆర్. జనార్దననాయుడు, ఒంగోలు ...

వాడండి

"సింప్లెక్సు"

వస్తువులు

"చార్ మినార్" బ్రాండు

GENUINE DOUBLEBOILED

SIMPLEX OIL MILLS CO. BOMBAY

LINSEED OIL

అన్నిచోట్ల అమ్మబడును—

జీనైన డి.బి. లిన్సీడ్ ఆయిల్, ఫర్నిచర్ పాలిష్, పెయింట్లు, వార్నిష్, ఫిషైల్ టర్పెంటైన్ మొదలగునవి.

సోల్ ఏజంట్లు—

నేషనల్ ట్రేడింగ్ ఏజన్సీస్

61 జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు.

ఫోన్ నెం. 1527

[BN Publicity]

హానిమాన్

హోమ్యోపతిక్

దవాఖానా

సాగర్ టాకీసు ఎదురుగా

హైదరాబాదు-దక్కన్

నమ్మకమైనమందులు!! స్వల్పధరలు!!

మావద్ద అన్ని హోమియోపతి మరియు బయోకెమిక్ ఔషధములు అన్ని పొటెన్సీలలో, ద్రావకములు గాగాని పౌడరురూపకముగా గాని అమ్మకమునకు సిద్ధముగా యుండును.

మరియు

కుటుంబ ఔషధముల పెట్టెలు చిన్నతో లుపెట్టెలు, జేబుపెట్టెలు, హోమియో మరియు బయోకెమిక్ పుస్తకములు తెలుగులో మావద్ద దొరకును

Khan and Sons

స్త్రీల ఆరోగ్య సౌఖ్య ప్రదాయిని

"స్త్రీల ఋతువులు ... "

కుముద

ఈశ్వర ఫార్మసీ మద్రాసు

హైదరాబాదు, సికింద్రాబాదు అన్ని మందులషాపులలో దొరకును.

రఘునాథ్ మల్ బ్యాంకరు

ఆబిడ్ రోడు హైదరాబాదు-దక్కన్.

అన్ని రకముల బ్యాంకు వ్యవహారములు నేరముగా పద్ధతులలో జరుపబడును.

బ్రాంచిలు:—

జేమ్సుస్ట్రీటు సికింద్రాబాదు

పత్తర్ గట్టి హైదరాబాదు-దక్కన్

విత్తనములు

శీతాకాలపు [20] విధములైన పూలగింజల విత్తనములు రు. 1-0-0

12 విధములైన పుష్పవిత్తనములు రు. 1-8-0

ది పూనా సీడ్ ఏజన్సి

299, రాంకోట్, సుల్తాన్ బజార్,

హైదరాబాదు-దక్కన్.

We keep good time!

AND SO DO WE!

ఇండియాకొరకు ప్రత్యేకంగా తయారుచేయబడినవి!

కాలమును చూపుటలో శ్రేష్ఠమైనవి ... వెస్టెండ్ వాచీలు ...

రవాణా ఖర్చులు లేని ... ప్రయత్నించి చేస్తాము.

వెస్టెండ్ వాచ్ కంపెనీ

బొంబాయి. కలకత్తా.

WEST END WATCH Co

BOMBAY CALCUTTA

సరస్వతీ పాకెట్ డిక్షనరి

... 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ... ఇంగ్లీషు ... 666 పేజీలు. ... వెల రు 1-8-0

వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, ...

నవలలు-నాటకములు-కథలు

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును ... సరస్వతీగ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు, 26 కథలపుస్తకములు ఇందుకు ... సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

అలాప

కనుసువ్యాధి, వీర్యనష్టమును తప్పకుండా పోగొట్టును మరియు నిర్వీర్యులకు చైతన్యము నిచ్చును.

నిజమయినటానికు

యం. ఆర్థర్ అండు కంపెనీ

నాంపల్లిరోడ్ : : హైదరాబాదు-దక్కన్

జిల్లాలలో ఏజంట్లు కావలెను.

అలాప ఈక్రింది స్థలములలో దొరకును:— ... అబ్దుర్ రజాక్, ... కమాన్, ఆబిడు రోడ్, హైదరాబాదు-దక్కన్ మరియు ... అప్పర్ టాంకుస్ట్రీటు సికిందరాబాదు

మొదలియార్ అండు కో., ఆబిడు జనరల్ మర్చంటు హైదరాబాదు. ...

ఏ. యస్. అబ్దుల్ ఖాదర్, జనరల్ మర్చంటు జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు

Khan and Sons

వీర్యనష్టనివారణ ...

... వీర్యనష్టముచే పురుషత్వము పోగొట్టుకున్నవారు ... 30 సంవత్సరముల నుండి అనేకమంది ... 3 పూటలలో ప్రత్యక్షగుణము ... 40 దినముల ... 0-12-0 ...

డాక్టరు రత్నం అండుసన్సు మెడికల్ హాల్ 262- ... హైద

చందా వివరాలు
సంవత్సరము చందా 6 పావలి రూపాయలు
ఆరు నెలలకు „ 3-౦౦-౦ „
బ్రిటిషిండియాలో సంవత్సరం చందా ౭ రూపాయలు
విడి ప్రతిక ౦-౧-౦
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

Volu 18 — No. 61 | *Published on every Monday and Thursday Hyderabad Dn* | 29 11—1943

క్షామదేవత నోముల పంట

ఆకటి చావులు తగ్గలేదు

బెంగాలులో ఎప్పటివలెనే జనులు కూటికి లేక చచ్చుచున్నారు. హిందూ మస్లిం అనాథ శవసంస్కార సంఘాలకు చేరినందుకుగా పని కలదు. వారు విసరకుండా ప్రేతసంస్కారము యథావిధిగా చేయుచున్నారు. ఇంగ్లాండులోని స్త్రీలకు దాకరుణ కలిగించి నిన్నటి ఆదివారమునాడు వాటిగిర్జాలలో వైకుంఠములోని కీర్తుడా బెంగాలు ప్రజలపై కరుణజూపుమాఅని ప్రార్థనలు చేసిరి. ప్రార్థనలతో పాటు చర్చిలకు వచ్చిన వారివద్ద దానధర్మాలు తీసుకొని బెంగాలు పంపనున్నారట.

పంజాబు నేషనల్ బెంకు మేనేజరగు యోధరాజుగారు తనసొంతమునుండి 3౫౦౦౦ రూపాయిలు బెంగాలు క్షామబాధితుల సహాయార్థము వ్యయముచేయుటకై అఖిల భారత ప్రతినిధి సభ వారికిచ్చినారు. ఇది చాలా గొప్ప వ్యక్తిగత దానము.

కలకత్తా ఆసుపత్రులలో దినంబాగానే మంది కూటికిలేక చస్తున్నారు. సిరాజిగంజిలో వీధిలో ఒకవీసుగను గడ్డలు ఫలాహారము చేసిరి. వరి పంటవచ్చినను సిరాజిగంజిలో ధరలు తగ్గలేదు. చావులుకూడా తగ్గలేదు. బాలసోరులో ౫౦ మంది ఆకలిచేతనంచచ్చినారు.

గతవారము స్టేటు కౌన్సిలులో బెంగాలు ఘోరాలనుగూర్చిచర్చ జరుగగా యిక కేంద్రప్రభుత్వమే బాధ్యతవహించి క్షామానికి విరుగుడు చేస్తామని లేదని ప్రభుత్వపక్షాన జవాబిచ్చిరి.

జనగామలో ఉపసమితి స్థాపన

౨౫—౧౧—౪౩ శుక్రవారం ఉదయం ౧౧ గంటలకు జనగామలో పరిషత్తు యొక్క ఉపసమితి స్థాపింపబడెను. దీనికొఱకు హైదరాబాదునుండి పరిషదధ్యక్షులగు శంకరనారాయణరావు ఎం.ఏ.ఎల్.ఎల్.బి.గారును కార్యదర్శి అగు వి. వెంకట శేషయ్య, కం నరసింహాచార్యులు గార్లును వెళ్ళిరి. సమావేశమునకు సుమారు ౩౦ మంది యువకులును వృద్ధులును వచ్చిరి. కార్యదర్శిగారగు వి. వెం: శేషయ్యగారు పరిషత్తుయొక్క పూర్వచరిత్రను తెల్పి దానికి శాఖలను స్థాపించు అవసరమును తెలుపుచు ఇట్లుపన్యసించిరి—

"ప్రతిజాతికిని భాష, సారస్వతములనువాని అభివృద్ధికి అవశ్యకములు. భాషాభిమానము లేనిచో భాష యభివృద్ధికాజాలదు; భాషాసారస్వతముల నభివృద్ధికి తెచ్చుకొనజాలనిజాతి మృతప్రాయమై పోవును. అట్టిజాతికి నాగరికతగాని; గణనగాని యుండజాలదు. పూర్వము మన మహారాజులు ఆంధ్రసామ్రాజ్యము నేలినరోజులలో స్వభాషనభిమానించి యాంధ్రసారస్వత రక్షణకై పాటుబడియుండిరి; అందువలనే నేటికీమాత్రమేని మన భాషాసారస్వతములు బ్రతుకగలిగినవి; నేడట్టి రాజులు మనకులేరు, మనభాషకు రాజాదరణము లేదు. అట్టిచో ప్రజలేదానినాదరించి రక్షింపుకొనరోజాలరు; నేడు మనభాష కట్టి యాదరముదొరకు చున్నదో లేదో మీరు గమనించుచునే యున్నారు, ఇతరులగు మనసోదరజాతులవారు వారివారి భాషాసారస్వతములను పరిషత్తుల ద్వారా పోషించుకొనుటచూడ మెచ్చుటగొల్పుచున్నవి. ఇతరాంధ్రదేశములో పరిషత్తులు పనిజేయుచున్నవి, మన తెలంగాణమునకొక ముఖ్యపరిషత్తు అవశ్యకమని గుర్తించుటచే పరిషత్తు స్థాపింపబడి దాని ద్వారా తెలంగాణమునకెంతయును సేవచేయుటకు పూనుకొనెను ఇదిబుర్రకథలతో ఆగు పనికాదు, మన యాంధ్రులెల్లరును ఉత్సాహవంతులయి యీ కార్యమునవహించి తమతమ గ్రామములలో దీని శాఖలను స్థాపించి పరిషత్తు జేయుచున్న దానికి చేయూతనిత్తురని నమ్ముచున్నాను.

పిదప శ్రీ కం; నరసింహాచార్యులు, శంకరనారాయణరావు గార్లు పరిషత్తుయొక్క నియమావళిని వివరించి, పరీక్ష పాఠ్యగ్రంథములనుగూర్చి వివరించిరి, పిమ్మట సభ్యులు చాలమంది ఉత్సాహముతో దీనినంగీకరించి సభ్యత్వపత్రములపై సంతకములు పెట్టిరి. దీనివలన జనగామ ఆంధ్రులఉత్సాహము ప్రకటనమయినది, అక్కడ పరిషత్తుశాఖకు కార్యకర్తలుగాని యీక్రిందివారినేర్పాటు జేయుటైనది.

అధ్యక్షులు శ్రీ సోమరాజు లక్ష్మీనారాయణగారు; కార్యదర్శి: వడ్లమూడి కామేశ్వరరావుగారు, స. „ అరవపల్లి నారాయణశాస్త్రిగారు, శ్రీ సభ్యులు — కాకోటి బంగారు; శ్రీ పబ్బా కాశీపతిగారు; శ్రీ పెద్దినారాయణగారు, శ్రీ జి. రామలింగయ్యగారు, వెంటనే నలుగురుయువకులు (కార్యవర్గసభ్యులు — ఇతరులును) పరీక్షకు కూర్చుండుటకు ప్రమాణములుచేసిరి, శ్రీవడ్లమూడి కామేశ్వరరావుగారుపరీక్షాభ్యర్థులకు దరకుచదువు చెప్పుటకు వాగ్దానంజేసిరి; ఒంటిగంటకు సమావేశము ముగిసెను. ఇట్లు

కం. వేం- నరసింహాచార్యులు.

సం; కార్యదర్శి,

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S Prathap Reddy, B.A., B.L.